ప్రజాజ్యోతి
నిజామాబాద్ కామారెడ్డి
శుక్రవారం । 10 । అక్టోబరు । 2025 పేజీలు 4

## మధ్యాహ్న భోజన పథకం బిల్లులు వెంటనే చెల్లించాలి

3




# వైన్‌షాపులకు 71 దరఖాస్తులు

3



# రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపిక

నాగిరెడ్డిపేట్,అక్టోబర్ 09(ప్రజాజ్యోతి): నాగిరెడ్డిపేట్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల గోపాల్ పెట్ కు చెందిన నలుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయి నెట్ బాల్ క్రీడా పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల పీడీ సబాత్ కృష్ణ గురువారం తెలిపారు.ఇటీవల కామారెడ్డి జిల్లా బీర్కూర్ మండల కేంద్రంలో నిర్వహించిన జిల్లాస్థాయి నెట్ బాల్ పోటీల్లో పాఠశాలకు చెందిన అర్చన, నందిని, సాకేత్, మనోహర్ లు ఉత్తమ ప్రతిభ కనబరిచి ఈ నెల 10,11,12 తేదీల్లో మహబూబ్ నగర్ లో జరిగే రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొనున్నట్లు ఆయన తెలిపారు.రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలకు ఎంపికైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు వెంకట్ రాంరెడ్డి,ఉపాధ్యాయు బృందం అభినందించారు.రాష్ట్రస్థాయి నెట్ బాల్ పోటీలలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి ఎంపిక కావాలని ఆకాంక్షించారు.



## సన్న చిన్న కారు రైతుల కు ప్రభుత్వం న్యాయం చేయదా?

**- పాసుబుక్ ఉన్న ప్రతి రైతుకు నెలకి 5000 ఇవ్వాలి.**

**- రైతు భరోసా తో కౌలు రైతుల దక్కని ప్రతిఫలం.**

భిక్కనూరు,అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)
భిక్కనూరు మండలంలోని జంగంపల్లి గ్రామానికి చెందిన తెలంగాణ రైతు హక్కుల సాధన సమితి జిల్లా అధ్యక్షుడు గోత్రాల శివశంకర్ రైతు సమస్యల పట్ల మాట్లాడుతూ... ప్రస్తుతం ఉన్న ప్రభుత్వం రైతుల పట్ల వివక్షను చూపిస్తూ అక్కరకు రాణి హామీలను ఇస్తూ, ప్రజలను తప్పుదోవ పట్టిస్తూ,అనవసరపు పథకాలను అమలు చేస్తూ, రైతులకు, ప్రజలకు అవసరమున్న పథకాల అమలులో వెనుకడుగు వేస్తూ, ప్రభుత్వం విఫలమైందని దేశానికి అన్నం పెట్టే రైతన్న కోసం ఆలోచించకుండా కాలయాపన చేస్తుందని, ఇటీవల కురిసిన అకాల వర్షాల కారణంగా పంట నష్టపోయిన రైతు మరింత జీవచ్ఛవంగా మారుతున్నాడని, దీని ద్వారా పాసుబుక్కున్న ప్రతి రైతుకు ప్రతినెల 5000 రూపాయల ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు.అదేవిధంగా రైతు భరోసా ద్వారా అందుతున్న డబ్బు కౌలు రైతులకు న్యాయం చేయట్లేదని, భూభారతి ద్వారా ఆర్ వో ఆర్ లో రైతు యొక్క పేరు మీద కాకుండా ఇతరుల పేర్ల మీద భూమి ఉంటుందని, రెవెన్యూ అధికారుల నిర్లక్ష్యం వల్ల రైతులు ఆగం అవుతున్నారని తద్వారా లంచగొండి వ్యవస్థకు మరింత బలం చేకూరుతుందని, ఇలాంటి సమస్యల పైన చర్యలు తీసుకోవడం పట్ల ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని ఆయన మండిపడ్డారు .ఇటీవల కురిసిన భారీ వర్షాలతో సీఎం రేవంత్ రెడ్డి మరియు ఇన్చార్జి సీతక్క జిల్లాను పర్యటించి 40 రోజులు గడిచినప్పటికీ కూడా నష్టపరిహారం ఇవ్వకపోవడం పట్ల ప్రభుత్వ వైఫల్యం స్పష్టంగా తెలుస్తుంది అని ఆయన తెలిపారు.రైతుల హక్కుల సాధన కొరకు వారి అభివృద్ధి కొరకు ఎంతటి పోరాటానికైనా తాము సిద్ధంగా ఉన్నామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో బుచ్చయ్య, సాయిలు, సిద్ధ రాములు తదితరులు పాల్గొన్నారు.



## పోలీస్ కళాబృందం అవగాహన సదస్సు

గాంధారి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా ఎస్పీ రాజేష్ చంద్ర ఆదేశాల మేరకు గురువారం నాడు గాంధారి మండల కేంద్రంలోని బస్టాండ్ ఆవరణలో జిల్లా పోలీస్ కళాబృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. దొంగతనాలు, సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలు, షీ టీమ్స్, రోడ్డు ప్రమాదాల నివారణ వంటి ముఖ్య అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో భాగంగా పోలీస్ కళాబృందం బృందం సభ్యులు పాటలు, మాటల ద్వారా ప్రయాణికులకు సులభంగా అర్థమయ్యే విధంగా వివరించారు.సైబర్ నేరాలపై ఫిర్యాదుల కోసం టోల్ ఫ్రీ నంబర్ 1930కు కాల్ చేయాలని సూచించారు. మహిళల భద్రత కోసం షీ టీమ్స్ నంబర్ 8712686094ను, అత్యవసర సమయాల్లో డయల్ 100ను వినియోగించాలని కోరారు. రోడ్డు ప్రమాదాల నివారణకు డ్రంక్ అండ్ డ్రైవ్ చేయొద్దని, డ్రైవింగ్ చేస్తూ సెల్ ఫోన్ మాట్లాడకూడదని హెచ్చరించారు.యువత మాదకద్రవ్యాలు, గంజాయి, డ్రగ్స్‌కు బానిస కాకుండా పెడదారులు పట్టకుండా జాగ్రత్తలు చెప్పారు.మహిళలు, చిన్న పిల్లలపై జరుగుతున్న హత్య నేరాలు, బాల్య వివాహాలు, లైంగిక నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. సెల్ ఫోన్లు, యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్ బుక్ వంటి సోషల్ మీడియా వాడకంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. పోలీస్ కళాబృందం ఇన్‌చార్జి హెడ్ కానిస్టేబుల్ రామంచ తిరుపతి, యు. శేషారావు, పీసీలు ప్రభాకర్, సాయిలు ఈ అవగాహన కార్యక్రమంలో పాల్గొని ప్రజలకు సందేశాన్ని అందించారు. బస్టాండ్‌లో ఉన్న ప్రయాణికులు, ప్రజలు ఈ కార్యక్రమాన్ని ఆసక్తిగా వీక్షించారు.




## మహిళల రక్షణ కోసమే షీటీంలు

ఎల్లారెడ్డి అక్టోబర్ – 9(ప్రజా జ్యోతి) : మహిళ రక్షణకు భద్రత కోసమే షీ టీంలు పనిచేస్తున్నయని షీటీం కానిస్టేబుల్ శ్రీశైలం, సుప్రజా అన్నారు.గురువారం షీటీం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు షీటీంలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. మహిళల భద్రత, ఆన్లైన్ మోసాలపై, యాంటీ డ్రగ్స్ పై అవగాహన కల్పించారు.మహిళల రక్షణ కోసం ప్రతి రోజు బస్టాండ్ ,ప్రధాన చౌరస్తాలో జన సమీకరణ ప్రాంతాల్లో కాలేజీల వద్ద షీటీం నిరంతరంగా మఫ్టీలో ఉంచడం జరుగుతుందని , ఎవరైనా వేధింపులకు గురి చేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా షీటీం నంబర్ కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్ చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు.అత్యాశకు పోయి సైబర్ క్రైమ్ ఆన్లైన్ మోసాలు ,లోన్ యాప్స్ గురవుతున్నారని వాటికి జోలికి పోకుండా ఉండాలని, ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.







## రేషన్ బియ్యం పంపిణీలో భారీ అవినీతి 216 క్వింటాళ్ల బియ్యం మాయం!

గాంధారి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని గండివేట్ గ్రామంలో రేషన్ బియ్యం పంపిణీలో జరుగుతున్న భారీ అవినీతిపై ఎన్ఫోర్స్‌మెంట్ విభాగం దృష్టి సారించింది. రేషన్ డీలర్ ద్వారా స్థానిక లబ్ధిదారులకు పంపిణీ చేయాల్సిన బియ్యం సరైన విధంగా ఇవ్వడంలేదని ప్రజలు చేసిన ఫిర్యాదుల మేరకు అధికారులు తక్షణ చర్యలు చేపట్టారు.ఎన్ఫోర్స్మెంట్ డిపార్ట్‌మెంట్ అధికారులు గ్రామంలోని రేషన్ షాపుపై సర్వే నిర్వహించారు. ఈ తనిఖీల్లో సుమారు 150 క్వింటాళ్ల సన్న బియ్యం మరియు 66 క్వింటాళ్ల దొడ్డు బియ్యం లెక్కల్లో తేడా వచ్చి, మాయమైనట్టు గుర్తించారు. అంటే, మొత్తం 216 క్వింటాళ్ల బియ్యంలో భారీగా అక్రమాలు జరిగినట్టు నిర్ధారణ అయ్యింది.ప్రజల పంపిణీకి ఉద్దేశించిన ఇంత పెద్ద మొత్తంలో బియ్యం పక్కదారి పట్టడంపై అధికారులు సీరియస్‌గా ఉన్నారు. తదుపరి చర్యల కోసం స్థానిక అధికారులకు పూర్తి నివేదిక అందజేయడం జరిగిందని డీటీ సురేష్ తెలిపారు.

## మద్యం తాగి వాహనం నడిపిన 6 గురికి జైలు శిక్ష



కామారెడ్డి రూరల్ అక్టోబర్ 9 ప్రజా జ్యోతి
దేవునిపల్లి పి.ఎస్ పరిధిలో మద్యం తాగి వాహనం నడిపి పట్టుబడిన పదిమంది ని సెకండ్ క్లాస్ మేజిస్ట్రేట్ గారి ముందు ప్రవేశపెట్టగా, ఆరుగురికి ఒక రోజు జైలు శిక్ష, 1000/- జరిమాన విధించటం జరిగింది. మరియు నలుగురికి రెండు రోజుల జైలు శిక్ష, 1000/- జరిమానా విధించటం జరిగింది.

## కాంగ్రెస్ శ్రేణులకు గులాబి కండువా కప్పిన మాజీ జడ్పీటీసీ తానాజీ రావు

గాంధారి, అక్టోబర్ 9 (ప్రజాజ్యోతి)
గాంధారి మండలంలోని పోతంగల్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. గురువారం నాడు కాంగ్రెస్ పార్టీకి చెందిన కీలక నాయకులు, కార్యకర్తలు పార్టీకి రాజీనామా చేసి భారత్ రాష్ట్ర సమితి (బీఆర్ఎస్) గూటికి చేరారు.కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మంగలి గంగయ్యతో పాటు సీనియర్ నాయకులు బాణపురం పోతిరెడ్డి, వడ్ల వెంకటి, అట్కరీ బాలరాజు, కర్రోల రాములు, గుడుసావ్ మరియు పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు సామూహికంగా రాజీనామా చేశారు.అనంతరం వీరంతా బీఆర్ఎస్ లో చేరగా, మాజీ జడ్పీటీసీ తానాజీ రావు మరియు బీఆర్ఎస్ మండల అధ్యక్షులు శివాజీ రావు వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ చేరిక కార్యక్రమంలో గ్రామస్తులు, బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైన్ షాప్లకు 71 దరఖాస్తులు



కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 9. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి స్టేషన్ ఫరిది లో మొత్తం 15వైన్ షాప్లకు గాను 18దరఖాస్తులు రాగా దోమకొండ స్టేషన్ పరిధిలో మొత్తం 8, వైన్ షాప్లకు 10 దరఖాస్తులు వచ్చాయి. ఎల్లారెడ్డి స్టేషన్ పరిధిలో మొత్తం 07, వైన్ షాప్లకు 04,దరఖాస్తులు వచ్చాయి. బాన్సువాడ స్టేషన్ పరిధిలో మొత్తం 09,వైన్ షాప్లకు గాను 16దరఖాస్తులు వచ్చాయి. బిచ్కుంద స్టేషన్ పరిధిలో మొత్తం 10,వైన్ షాప్లకు గాను 23,దరఖాస్తులు వచ్చాయి. గురువారం వరకు కామారెడ్డి జిల్లాలో 49,వైన్ షాప్ లకు 71, దరఖాస్తులు వచ్చాయి. ఈ రెండవ శనివారం అనగా తేది 11-10-2025 నాడు కూడా యధావిధిగా దరఖాస్తులు తీసుకొన బడుతాయి.మరియు ఒకరు ఎన్ని అయినా అప్లికేషన్స్ వేసుకొనవచ్చును అలాగే ఎక్కడైనా వేసుకొనవచును . ప్రభుత్వ ఆదాయానికి గండి పడేలాగా ఎవరైనా ప్రయత్నాలు చేస్తూ సిండికేట్ లు గా ఏర్పడి తే కఠిన చర్యలు తీసుకొన బడుతాయి .ఇటువంటి వారి పై ఎక్సైజ్ ఇన్ఫోర్స్మెంట్ టీం గట్టి నిఘా ఏర్పాటు చేశాయని జిల్లా ఎక్సైజ్ సూపర్డెంట్ బి హనుమంతరావు తెలిపారు.



## ద్విచక్ర వాహనాల సంతను సందర్శించిన ఎస్ఐ మహేష్

కామారెడ్డి ప్రతినిధి అక్టోబర్ 9. (ప్రజాజ్యోతి)
కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రతి గురువారం నిర్వహించే ద్విచక్రా వాహనాల సంతను ట్రాఫిక్ ఎస్ఐ మహేష్ సందర్శించారు ప్రతి వెహికల్ యొక్క ఆర్ సి మరియు ఓనర్ షిప్ ని తనిఖీ చేయడం జరిగింది. అదేవిధంగా కొనుగోలుదారులకు వెహికల్ కొనే ముందు ఆర్ సి మరియు వెహికల్ కి సంబంధించిన అన్ని పత్రాలను చూసుకున్న తర్వాత మాత్రమే వెహికల్ కొనవాల్సిందిగా అవగాహన కల్పించడం జరిగింది.



## బాధిత కుటుంబానికి పరామర్శ

రామారెడ్డి అక్టోబర్ 09 (ప్రజా జ్యోతి)
అన్నారం గ్రామం లోని చిన్న గంగయ్య కొద్దీ రోజుల క్రితం ఆరోగ్యం క్షిణించడం జరిగింది.వారి కుటుంబాన్ని పరమర్శించడానికి మాజీ జడ్పీటీసీ నా రెడ్డి మోహన్ రెడ్డి కలవడం జరిగింది.ఇట్టి కార్యక్రమం లో ఎండి.సల్మాన్, రగోత్తం, ఎస్.కె.ఖాసీం, చిన్న గంగ రెడ్డి, దయానంద్,ఎల్లం, తదితరులు పాల్గొనడం జరిగింది.

## రోడ్డుపై గుంతలను పూడ్చిన ప్రైవేట్ పాఠశాల సిబ్బంది

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 9 (ప్రజా జ్యోతి)
రోడ్డుపై గుంతలను పూడ్చిన ప్రైవేటు పాఠశాల యాజమాన్యం. గత నెల క్రితం కురిసిన వర్షాలకు నిజామాబాద్ జిల్లా రూరల్ సిరికొండ మండల కేంద్ర నుండి భీంగల్ వెళ్లే రోడ్డుపైన ఏర్పడిన భారీ గుంతల వలన నిత్యం వాహన చోదకులు ప్రమాదాల భారీన పడుతూ గాయాల పాలౌతున్న దృశ్యాలను చూసి చలించిపోయిన సత్యశోధక్ పాఠశాల కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య గురువారం 10వేల రూపాయల విలువగల కంకర మిక్చర్ తెప్పించి, పాఠశాల సిబ్బంది తో కలిసి గుంతలను పూడ్చారు. గత నాలుగు సంవత్సరాలనుండి వర్షాలు కురిసిన ప్రతి సారి గుంతలు ఏర్పడటం కరస్పాండెంట్ ఆర్. నర్సయ్య చొరువ తీసుకొని తాత్కాలికంగా మొరంతో పూడ్చేది అయినా ప్రయోజనం లేకుండా పోయింది. ఈ రోడ్డు పై ఏర్పడుతున్న గుంతలకు దయచేసి సంబంధిత ఆర్ అండ్ బి అధికారులు స్పందించి శాశ్వత పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని పత్రికా ముఖంగా విజ్ఞప్తి చేస్తున్నారు. గుంతలను పాఠశాల సిబ్బంది పూడ్చడంతో పలువురు వాహనాదారులు పాఠశాల యాజమాన్యాన్ని అభినందించారు.



## మధ్యాహ్న భోజన పథకం బిల్లులు వెంటనే చెల్లించాలి

మోర్తాడ్ అక్టోబర్ 9(ప్రజా జ్యోతి)
మధ్యాహ్న భోజన పథకం కార్మికులకు బిల్లులు రాక దసరాకు పస్తులున్నరని గ్రీన్ ఛానల్ గురించి ప్రభుత్వం ప్రకటించిన జాడ లేదని వెంటనే మధ్యాహ్న భోజనం బిల్లులు చెల్లించాలని జిల్లా ప్రధాన కార్యదర్శి చక్రపాణి డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో మధ్యాహ్న భోజన పథకం కార్మికులు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గురువారం వరకు డబ్బులు రాకుంటే 13వ తేదీ నుంచి పూర్తిస్థాయిలో మధ్యాహ్న భోజన పథకం నిలిపివేస్తామని ప్రభుత్వానికి హెచ్చరిస్తున్నామని అన్నారు. ఎన్నో దపాలుగా పోరాటం చేయంగా పోరాట ఫలితాల్లో ప్రభుత్వం దిగివచ్చి ప్రతి నెల బిల్లులు ఇవ్వాలని కోరగా రాష్ట్ర ప్రభుత్వము గ్రీన్ ఛానల్ ను స్థాపించడం జరిగినదని పోయిన నెల సెప్టెంబరు 10వ తేదీ వరకు ఇస్తామన్న ఆలోచన ఇంతవరకు అమలు కాలేదని ఇస్తామన్న ప్రభుత్వం ఇప్పటికైనా గానీ గ్రీన్ ఛానల్ ద్వారా తప్పనిసరి గురువారం వరకు పోయిన సంవత్సరం నుంచి ఇప్పటివరకు కోడిగుడ్డు బిల్లు 2000 వేతనము 9 10 తరగతుల బిల్లులు అన్నీ కూడా పెండింగ్లో ఉన్నాయని అన్ని కూడా సెప్టెంబర్ వరకు కంప్లీట్ చేసి ఇవ్వాలని డిమాండ్ చేశారు. జిల్లాకు సుమారు ఇప్పటివరకు 10 కోట్ల రూపాయలు బకాయి ఉన్నదని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ మరియు నిత్యవసర సరుకులు కోడిగుడ్లు గ్యాస్ ప్రభుత్వమే సరఫరా చేయాలని లేదా ఒక పిల్లవానికి 25 రూపాయలు స్లాబ్ రేటు ఇవ్వాలని కోరారు. ఈ సమస్యలు పరిష్కరించకుంటే ఈనెల13వ తేదీనుంచి జిల్లా వ్యాప్తంగా మధ్యాహ్న భోజన పథకాన్ని నిలిపివేస్తామని నల్ల బ్యాడ్జీలు పెట్టుకొని నిరసన తెలుపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో కవిత బాబాయి గోవిందు పద్మ సమీరా మండల బాధ్యులు తోపాటు కార్మికులు కూడా పాల్గొన్నారు.




## కారోబర్ ఆగడాలను అరికట్టేది ఎట్ల...?

**... కారబర్ ఆగడాలకు సహకరిస్తున్న పోలీసులు**

**... ప్రభుత్వ స్థలాల పైన కన్ను నిలదీస్తే బెదిరింపులు**

**... మినీ వాటర్ ట్యాంక్ స్థలం కబ్జా చేయాలనే ఉద్దేశంతోనే**



ఇందల్వాయి,( ప్రజా జ్యోతి న్యూస్ )
అక్టోబర్, 9
ఇందల్వాయి మండల కేంద్రంలోని (గౌరారం)లింగాపూర్ గ్రామానికి చెందిన ఎస్సీ కాలనీకి మహిళలనూ కొండ రవి (గౌరారం) గ్రామంలో విధులు నిర్వహిస్తున్న కారోబార్, కొండ రవి,కొండ నారాయణ కుటుంబానికి చెందిన కొండ సవిత,కొండ పార్వతి కొండ అదే గ్రామంలో కారోబర్గా కొనసాగుతున్న కొండా రవీలు భయభ్రాంతులకు గురి చేస్తు,వేధిస్తున్నారని ఎస్సీ కాలనీవాసులు తెలిపారు. అనార్హులుగా ఉన్న కొండా సవిత పేరుపైన ఇందిరమ్మ ఇల్లును ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ప్రభుత్వం అనరులకు ఇందిరమ్మ ఇల్లు ఇవ్వడం సరికాదన్నారు. వెంటనే పై అధికారులు స్పందించి ఇందిరమ్మ ఇల్లుకు సంబంధించిన సంబంధించిన బిల్లును వెంటనే ప్రభుత్వం స్పందించి ఇందిరమ్మ ఇల్లు బిల్లు రాకుండా చూడాలని కోరారు. ఎస్సీ కులానికి చెందినవారుమని వారు తమపై వేధిస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తమ పట్ల చట్టబద్ధంగా ఎవరు అర్హులు ఎవరు అనార్హులు అనే దానిపైన సర్వే చేసి నిర్ణయం తీసుకోవాలన్నారు. ఇంద్రమ్మ ఇళ్లకు ఇంకా చాలామంది అర్హులు ఉన్నారని పేదలు మధ్యతరగతి కుటుంబాలకు చెందిన వారు ఉన్నారని వారు పేర్కొన్నారు. కొండ నారాయణపైన వాళ్ళ కుటుంబ సభ్యుల పైన కారబర్గా విధులు నిర్వహిస్తున్న కొండ రవి పైన చట్టబద్ధంగా చర్యలు తీసుకొని తమ పైన దుచ్చర్యాలకు పాల్పడకుండా చూడాలని ఈ సందర్భంగా కోరారు.

## గర్భిణులు పోషకాహారం తీసుకోవాలి

మోర్తాడ్ అక్టోబర్ 9(ప్రజా జ్యోతి ) గర్భిణీలు బాలింతలు తప్పనిసరిగా పోషకాహారం తీసుకోవాలని సిడిపిఓ స్వర్ణలత అన్నారు మండలంలోని దొనకల్ గ్రామంలో 8వ పోషణ మాసం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా స్వర్ణలత మాట్లాడుతూ పోషక విలువతో కూడిన ఆహారాన్ని తప్పనిసరి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఏసిడిపిఓ జ్ఞానేశ్వరి హెల్త్ సూపర్వైజర్ మారుతి ఐసిడిఎస్ సూపర్వైజర్ మంజుల ఆయా గ్రామాల అంగన్వాడి టీచర్లు ఆశా వర్కర్లు తదితరులు పాల్గొన్నారు





# ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటు

రెంజల్, అక్టోబర్ 08 (ప్రజాజ్యోతి) :
రెంజల్ మండల కేంద్రంలోని ఐకేపీ ఆధ్వర్యంలో బుధవారం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రలను రెంజల్ ఏపీఎం మోహన్ ప్రారంభించారు.మండలంలోని బాగేపల్లి, కునేపల్లి, దండిగుట్ట, దూపల్లి గ్రామాలలో ఐకెపి ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసినందున రైతులు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని ఏపీఎం మోహన్ కోరారు. ఏ గ్రేడ్ ధాన్యానికి 2,389 బి గ్రేడ్ రకం ధాన్యానికి 2,369 రూపాయలను ప్రభుత్వం ఇస్తుందన్నారు. రైతులు ప్రభుత్వం ఏర్పాటు చేటసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన ధాన్యానికి వారం రోజుల్లోనే రైతు ఖాతాల్లో డబ్బులు జమవుతాయని ఆయన అన్నారు. దళారులకు ధాన్యాన్ని విక్రయించకుండా నేరుగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని విక్రయించి లాభాలు పొందాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండల, సిబ్బంది ,రైతులు పాల్గొన్నారు .మండల మహిళా సమాఖ్య అధ్యక్షురాలు ప్రమీల, బాగేపల్లి గ్రామ సంఘం అధ్యక్షురాలు కళావతి కూనేపల్లి గ్రామ సంఘం అధ్యక్షురాలు సావిత్రి, దండిగుట్ట గ్రామ సంఘం అధ్యక్షురాలు సూర్యా కుమారి, దూపల్లి గ్రామ సంఘం అధ్యక్షురాలు దేవగంగు, ఏపీఎం మోహన్, సీసీలు పోశెట్టి, కృష్ణ, శ్యామల, శివకుమార్, భాస్కర్, గ్రామ సంఘంల సభ్యులు, సీఏలు ఇందు, సునీత, వరలక్ష్మి, లావణ్య, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ విస్తృత స్థాయి సమావేశం

నిజామాబాద్ రూరల్: అక్టోబర్, 9 (ప్రజా జ్యోతి)
నిజామాబాద్ రూరల్ సిరికొండ మండల కేంద్రంలోని కె.జీ. దాస్ ఫంక్షన్ హాల్‌లో గురువారం జడ్పీటీసీ, ఎంపీటీసీ, సర్పంచుల ఎన్నికలపై బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి మాజీ ఆర్టీసీ చైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్సీ వీ.జీ. గౌడ్, యువ నాయకుడు రూరల్ బిఆర్ఎస్ పార్టీ ఇన్చార్జి బాజిరెడ్డి జగన్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సమావేశంలో రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల దృష్ట్యా పార్టీ బలోపేతం, గ్రామస్థాయి నాయకత్వ సమన్వయం, అభ్యర్థుల ఎంపికపై చర్చ జరిగింది. బిఆర్ఎస్ పార్టీ సిద్ధాంతాలను ప్రజలకు మరింత చేరువ చేసేందుకు, గ్రామ పంచాయతీ స్థాయిలో కేడర్ ను బలోపేతం చేయడానికి సలహాలను సూచనలు తెలియజేశారు. క్యాడర్ ను పెంచే దిశగా నిర్ణయాలు తీసుకున్నామని పార్టీ వర్గాలు తెలిపాయి. మండలంలోని అన్ని గ్రామాల నుండి బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో హాజరయ్యారు. ఎంపీటీసీ, జడ్పీటీసీ, సర్పంచ్ స్థాయిలో పార్టీ విజయాన్ని సాధించేందుకు అవసరమైన వ్యూహాలపై ఈ సమావేశం ప్రధాన చర్చకు వేదిక అయ్యిందని పలువురు పార్టీ నాయకులు తెలిపారు.



# మహిళ మిస్సింగ్

ఆర్మూర్, అక్టోబర్ 9(ప్రజాజ్యోతి)
ఆర్మూర్, పై ఫోటోలో ఉన్న మహిళ పేరు బొమ్మన జలజ, తండ్రి పేరు జలంధర్, 25 సంవత్సరాల వయసు మామిడిపల్లి ఈమె పోయిన నెల సెప్టెంబర్ 11వ తారీఖు నాడు ఉదయం 1100 ప్రాంతంలో తన స్నేహితురాలు ఇంటికి వెళ్తానని చెప్పి ఇంటిలో నుండి బయలుదేరి వెళ్ళింది కానీ ఇంటికి తిరిగి రాలేదు బంధువుల ఇళ్లలో స్నేహితులను అడిగిన కూడా ఆమె ఆచూకీ లభించలేదు సిమెంట్ కలర్ పంజాబీ డ్రెస్ వైట్ కలర్ లెగ్గిన్ ప్యాంట్ ధరించి ఉన్నది ఈమె ఎత్తు 5.6 ఉండి చామన ఛాయ రంగులో ఉంటుంది ఈరోజు ఆమె తల్లి గంగా లక్ష్మి ఫిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేయడం జరిగింది ఎవరికైనా అచూకీ తెలిస్తే కింది నెంబర్లకు తెలియజేయగలరు పోలీస్ స్టేషన్ ఆర్మూర్ సీఐ ఆర్మూర్ 8712659858 ఎస్సై ఆర్మూర్ 8712578207.



# ఇందల్వాయి .. కాషాయ మాయం

ఇందల్వాయి ( ప్రజా జ్యోతి న్యూస్ ) అక్టోబర్, 9
ఇందల్వాయి మండలంలోని ఇందల్వాయి గ్రామానికి చెందిన పలువురు టిఆర్ఎస్ కాంగ్రెస్. కార్యకర్తలు నరేంద్ర మోడీ నాయకత్వానికి, బీజేపీ పరిపాలనకు ఆకర్షితులై ఈరోజు బీజేపీ జిల్లా అధ్యక్షుడు శ్రీ దినేష్ కులచారి గారి ఆధ్వర్యంలో ఇందల్వాయి గ్రామానికి చెందిన కాంగ్రెస్, %దీ=రా% పార్టీల నుండి 105మంది యువకులు, పెద్దలు, మహిళలు పెద్ద ఎత్తున బీజేపీలోకి చేరడం విశేషమని మండల అధ్యక్షులు లోలం సత్యనారాయణ అన్నారు. ప్రభుత్వం మారిన పేదల బతుకులు మారలేవని సత్యనారాయణ అన్నారు ఎన్నో అభివృద్ధి పనులు చేస్తున్న భారతీయ జనతా పార్టీ ని దృష్టిలో ఉంచుకొని ఇందల్వాయి గ్రామ ప్రజలు బిజెపిలో చేరడం శోచనీయమని అన్నారు మండలంలోని పలువురు నాయకులు పలువురు కార్యకర్తలు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు

